శిబిరంలో మాట్లాడుతున్న కలెక్టర్ టీఎస్ దివాకర, హాజరైన దివ్యాంగులు

దివ్యాంగులకు చేయూతనివ్వాలి

- ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి
- కలెక్టర్ టీఎస్ దివాకర

ములుగురూరల్, ఆగస్టు 21 : దివ్యాంగులకు చేయూతను ఇచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. బుధవారం గిరిజన భవన్‌లో సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అలింకో కంపెనీ వారి సహకారంతో దివ్యాంగులకు సహాయ ఉపకరణాల గుర్తింపు శిబిరాన్ని ఏర్పాటు చేయగా కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. గురువారం పస్రాలో, శుక్రవారం ఏటూరునాగారంలో ఈ శిబిరాలను ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో సంక్షేమశాఖ అధికారి స్వర్ణలతా లెనినా, అలిమ్‌కో ప్రతినిధి అశీష్, డీఆర్డీవో సంపత్‌రావు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ టీఎస్ దివాకర అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై అదనపు కలెక్టర్లు శ్రీజ, మహేందర్‌జీలతో కలిసి ఆయన అధికారులతో సమీక్షించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను పరిశీలించి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అన్నారు. గ్రామాల వారీగా సర్వే నంబర్ల ప్రకారం వెళ్తే పని సులభం అవుతుందని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, ఇన్‌చార్జి డీపీవో సంపత్‌రావు, జిల్లా ఇరిగేషన్ అధికారి అప్పలనాయుడు, తహసీల్దార్ విజయ్‌భాస్కర్, ఇరిగేషన్ ఏఈలు, ఆర్ఐలు, జీపీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నేటి ధర్నాను విజయవంతం చేయాలి

టేకుమట్ల, ఆగస్టు 21 : రైతు రుణమాఫీ కోసం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నేడు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం టేకుమట్ల మండలంలోని పలు కార్యక్రమాలకు ఆయన హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తానని రైతులను నమ్మించి గెలిచిన తర్వాత కొర్రీలు పెడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నదన్నారు. నేడు జరిగే ధర్నాలో మండలంలోని రైతులు, బీఆర్ఎస్ కార్యకర్తలు హాజరు కావాలని కోరారు. ఆయన వెంట కార్మిక శాఖ మండల అధ్యక్షుడు నేరేళ్ల రామకృష్ణగౌడ్, చిట్యాల మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్, మండల అధ్యక్షుడు రవి, బొడ్డు సదానందం, బందెల నరేశ్, వెంకటేశ్వర్‌రెడ్డి, నేరేళ్ల శ్రీను, నల్లబెల్లి రవీందర్, నర్సింగరావు, దొడ్ల కోటి, గువ్వాడి లక్ష్మణ్, కొండ్ర ఒదేలు ఉన్నారు.

అంబేద్కర్ సెంటర్‌లో..

కృష్ణకాలనీ : ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం అంబేద్కర్ సెంటర్‌లో ధర్నా నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్‌పటేల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధర్నాకు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ముఖ్యఅతిథులుగా హాజరవుతారన్నారు. నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, రైతులు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.

ములుగులో..

ములుగురూరల్ : కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పేరుతో రైతులను చేసిన మోసానికి నిరసనగా బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు ఆదేశాల మేరకు నేడు ములుగు జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు పోలెపు శ్రీనివాస్ బుధవారం తెలిపారు. జాతీయ రహదారిపై ర్యాలీ, కలెక్టరేట్ ఎదుట ధర్నా, అనంతరం వినతిపత్రం అందజేసే కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. రుణమాఫీ కాని రైతులు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, జిల్లా నాయకులు, పీఏసీఎస్ చైర్మన్‌లు, మండల, గ్రామ శాఖ అధ్యక్షులు తరలిరావాలన్నారు.

కన్నాయిగూడెంలో..

కన్నాయిగూడెం : మండలకేంద్రంలో నేడు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రుణమాఫీ కాని రైతుల పక్షాన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షుడు సమ్మయ్య తెలిపారు. ర్యాలీలో పార్టీ కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325792-All

CHANGE OF NAME
I, Syed Rafeeq Ahmed s/o Syed Habeeb Ahmed(New NAME) now lately called Syed Rafeeque Ahemed S/o Syed Habeeb Ahmed(Old Name)and resident of H.NO.11-23-2230, L B Nagar, Warangal, TS do herebysolemnly declare.

బోర్‌వెల్స్
★అశోక్ బోర్‌వెల్స్-6 1/2, 4 1/2 బోర్లు బావిలో సైడు, నీలువు బోర్లు వేయబడును. పాతబోర్లు ప్రెసింగ్, రీబోర్ చేయబడును. హన్మకొండ, మడికొండ. సంప్ర|| కె.అశోక్ సెల్: 9010735264
NTW-00000

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTek SEPTIC TANK CLEANING AND REPAIRING
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

PLOT FOR SALE
★హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీగా మహేశ్వరం, కందుకూరు, ముచ్చర్లలో ప్లాట్లు, విల్లాలు, ఇండ్లు అమ్మబడును. న్యూయార్క్, సింగపూర్‌లా శ్రీశైలం హైవే... Cont: 8008091512.
NT-332632

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

నేషనల్ హైవే భూసేకరణ పనుల్లో వేగం పెంచాలి

ఆర్అండ్‌బీ ప్రిన్సిపల్ సెక్రటరీ దాసరి హరిచందన

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 21 : నేషనల్ హైవే భూసేకరణ పనుల్లో వేగం పెంచాలని ఆర్అండ్‌బీ ప్రిన్సిపల్ సెక్రటరీ దాసరి హరిచెందన అన్నారు. బుధవారం ఆమె సచివాలయం నుంచి గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూసేకరణ పనుల పురోగతిపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐడీవోసీ కార్యాలయం నుంచి కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలోని మూడు మండలాల పరిధిలోని 14 గ్రామాల రైతులకు సంబంధించిన 130.5 హెక్టార్ల విస్తీర్ణం అవసరం ఉందన్నారు. ఇప్పటి వరకు భూసేకరణకు సంబంధించి రైతులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించామన్నారు. రిజిస్ట్రేషన్ ధరకు రెండు రెట్లు ఎక్కువ ఇవ్వడానికి అవార్డు జారీ చేస్తే రైతులు ఒప్పు కోలేదని, సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే కూడా పాల్గొని రైతులకు న్యాయం చేయాలని కోరారని తెలిపారు. మరోసారి రైతులతో సమావేశం నిర్వహించి భూసేకరణ పనులను పూర్తి చేస్తామన్నారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఎఫ్‌వో వసంత, ఆర్డీవో మంగీలాల్ పాల్గొన్నారు.

15 రోజుల్లో నిధులు రికవరీ చేయండి

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2016-17 నుంచి 2018-19 వరకు మంజూరు చేసిన యూనిట్లకు సబ్సిడీ నిధులు డ్రా చేసిన లబ్ధిదారుల నుంచి15 రోజుల్లో రికవరీ చేయాలని కలెక్టర్ రాహుల్‌శర్మ బ్యాంకర్లను ఆదేశించారు. బుధవారం ఐడీవోసీ కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సబ్సిడీ నిధులు డ్రా చేసిన అంశంపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ కార్యాచరణ ప్రణాళిక ద్వారా మంజూరైన యూనిట్లకు సబ్సిడీ నిధులు లబ్ధిదారులు డ్రా చేయాల్సి ఉంటుందని, అలా కాకుండా లబ్ధిదారులు నేరుగా సబ్సిడీ నిధులు డ్రా చేశారని అన్నారు. బ్యాంకుల వారీగా జాబితా అందజేశామని, 15రోజుల్లో నిధులను రికవరీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు, ఎల్డీఎం తిరుపతి, వివిధ బ్యాంకుల యూనిట్ల అధికారులు పాల్గొన్నారు.

కళాశాలలో 'యూత్ ఫెస్ట్'

ములుగురూరల్, ఆగస్టు 21 : తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు డీఎంహెచ్‌వో డాక్టర్ అల్లెం అప్పయ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో కలిసి యూత్ ఫెస్ట్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. డీఎంహెచ్‌వో మాట్లాడుతూ విద్యార్థులు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. 18యేళ్లు నిండిన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలన్నారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొప్పుల మల్లేశం, ఎయిడ్స్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ భవ్య, సిబ్బంది జ్యోతి, సారయ్య, సాయి, వైస్ ప్రిన్సిపాల్ ఎండీ రఫిక్, పీడీ సోమన్న, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల బహూకరణ

ఎస్సైకి సీసీ కెమెరాలు అందజేస్తున్న మనోజ్‌కుమార్, సుధాకర్

ఏటూరునాగారం, ఆగస్టు 21 : స్థానిక సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రూ.55 వేలు విలువ చేసే సీసీ కెమెరాలను ఎస్సై తాజుద్దీన్‌కు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వంగరి సుధాకర్, ఎర్రబెల్లి మనోజ్ కుమార్ అందజేశారు. ఎర్రబెల్లి మనోజ్‌కుమార్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో భాగం గా గ్రామానికి సీసీ కెమెరాలను అందించినట్లు తెలిపారు. మండలకేంద్రం లో పూర్తిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా ప్రణాళిక తయారు చేశామని, వ్యాపారులు ముందుకు రావాలని ఎస్సై కోరారు. సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మండల స్థాయి వాలీబాల్ పోటీలు

మంగపేట, ఆగస్టు 21 : స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో బుధవారం వాలీబాల్ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన జట్లు పోటీల్లో తలపడ్డాయి. చింతకుంట జట్టు ప్రథమ, రాజుపేట జట్టు ద్వితీయ స్థానంలో నిలిచాయి. వీరికి ఏటూరునాగారం సీఐ శ్రీనివాస్, ఎస్సై టీవీఆర్ సూరి బహుమతులు అందజేశారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సీఐ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. అనంతరం ఎస్సై సూరి, వాలీబాల్ క్రీడాకారులతో కలిసి ఆయన సే నో టూ డ్రగ్స్ పోస్టర్లను ఆవిష్కరించారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం అందిస్తే నగదు పారితోషికం అందిస్తామని, సమాచారం అందించిన వారి వివరాలను కూడా గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

విద్యుత్ ఉద్యోగులకు పదోన్నతులు

మహదేవపూర్, ఆగస్టు 21: మండలకేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న పలువురు ఉద్యోగులు పదోన్నతి పొందారు. ఐదు మండల్లాలోని 18మంది జేఎల్ఎంలు ఏఎల్ఎంలుగా పదోన్నతి పొందగా మహదేవపూర్ సెక్షన్‌లో జేఎల్ఎంగా పని చేస్తున్న సార్ల సతీశ్, వినయ్, రాజు, హరిశంకర్ పదోన్నతి పొందారు. వీరికి బుధవారం అధికారులు నియామక పత్రాలు అందించి అభినందించారు. డీఈ నాగరాజు, ఏడీఈ నాగరాజు, మండల విద్యుత్ అధికారి శ్రీకాంత్ పాల్గొన్నారు.

మొక్కలు నాటి కాలుష్యాన్ని తగ్గించాలి

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 21: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాతావరణ కాలుష్యాన్ని తగ్గించాలని సింగరేణి భూపాలపల్లి జీఎం అబీబ్ హుస్సేన్ అన్నారు. వన మహోత్సంలో భాగంగా బుధవారం కేటీకే ఓసీ-2 గని ఆవరణలో కార్మికులతో కలిసి జీఎం రెండు వేల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పచ్చదనాన్ని పెంచాలన్నారు. అనారోగ్యాల పాలు కాకుండా ఉండాలంటే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం వెంకటరామిరెడ్డి, కేటీకే ఓసీ-2 ఇన్‌చార్జి మేనేజర్ నజీర్, ఏరియా అధికార ప్రతినిధి మారుతి, ప్రాజెక్టు ఇంజినీర్ కృష్ణయ్య, కార్మికులు పాల్గొన్నారు.

బావమరిదిపై కత్తితో దాడి

కాటారం, ఆగస్టు 21 : బామ్మర్దిపై బావ కత్తితో దాడి చేసిన ఘటన మండలంలోని గుండ్రాత్‌పల్లి గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి జరిగింది. ఎస్సై అభినవ్ కథనం ప్రకారం.. గుండ్రాత్‌పల్లికి చెందిన నగునూరి శంకర్, పద్మ దంపతులకు కుమారుడు సాయికిరణ్, కూతురు సాయిప్రియ ఉన్నారు. సాయిప్రియను ఆరేళ్లక్రితం మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం బావ్‌రావుపేట గ్రామానికి చెందిన కమ్మగోని ప్రణయ్‌కు ఇచ్చి వివాహం జరిపించారు. మొదట్లో ప్రణయ్ భార్యతో సఖ్యంగానే ఉన్నాడు. కొన్ని నెలల తర్వాత అనుమానం, అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేస్తున్నాడు. పలుమార్లు పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీలు కూడా జరిగాయి. తన భార్యను బాగానే చూసుకుంటానని చెప్పి తీసుకెళ్లి పది రోజుల క్రితం మళ్లీ గొడవ పడడంతో సాయిప్రియ పుట్టింటికి వచ్చింది. దీంతో భార్యను కాపురానికి పంపాలని ప్రణయ్ కోరడంతో అత్తింటివారు ససేమిరా అన్నారు. తన భార్య కాపురానికి రాకుండా బామ్మర్ది సాయికిరణ్ అడ్డుపడుతున్నాడని, ఎలాగైన అతడి అడ్డు తొలగించుకోవాలనుకున్నాడు. మంగళవారం రాత్రి గుండ్రాత్‌పల్లికి వచ్చి సాయికిరణ్‌పై కత్తితో దాడి చేశా డు. అతను ప్రతిఘటిస్తూ తలను పక్కకు తప్పించి చేతిని అడ్డు పెట్టుకోవడంతో కత్తి నుదురు, ఎడమ చేతి మణికట్టుకు గుచ్చుకొని తీవ్ర గాయాలయ్యాయి. దీంతో అక్కడి నుంచి ప్రణయ్ పారిపోయాడు. సాయికిరణ్ ఫిర్యాదు మేరకు ప్రణయ్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

30 వరకు ఓపెన్ స్కూల్ ఫీజు గడువు

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 21 : ఓపెన్ టెన్త్, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల ఫీజు గడువు ఈ నెల 30 వరకు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా చెల్లించవచ్చని డీఈవో ముద్దమల్ల రాజేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ.25 ఆలస్య రుసుముతో సెప్టెంబర్ 4 వరకు, రూ.50తో సెప్టెంబర్ 9 వరకు గడువు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

సీఎం దిష్టిబొమ్మ దహనానికి బీజేపీ యత్నం

- అడ్డుకున్న పోలీసులు
- రుణమాఫీ పూర్తి చేయకపోతే పోరాటం ఉధృతం చేస్తామన్న నాయకులు

సీఎం దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకుంటున్న పోలీసు

మంగపేట, ఆగస్టు21: రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయాలని మంగపేట రైతు వేదిక వద్ద బుధవారం బీజేపీ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనానికి యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయకపోతే పోరాటం మరింత ఉధృతం చేస్తామన్నారు. రూ. 2లక్షల వర కు ఉన్న పంట రుణాలన్నీ మాఫీ చేస్తామని ఎన్నికల సమయం లో హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఆ తర్వాత అసంపూర్తిగా రుణమాఫీ చేసి రైతులను ఆందోళనకు గురి చేస్తున్నట్లు తెలిపారు. రైతులను నమ్మించి మోసం చేస్తే సహించేది లేదన్నారు. సంపూర్ణ రుణమాఫీ చే సేంత వరకు రైతులకు అండగా ఉండి వారి పక్షాన ఉద్యమిస్తామని పేర్కొన్నారు. ధర్నాలో బీజేపీ మండల అధ్యక్షుడు పల్నాటి సతీష్, జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి ఇందారపు ప్రతాప్, చల్లా రాంకీ, పోదెం సుధాకర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు రాజేష్, జిల్లా కార్యదర్శి కట్టుకో జు ప్రశాంత్, పగిడిపల్లి చంద్రం, మండల కార్యదర్శి బొల్లికొండ సాంబయ్య, సోషల్ మీడియా ఇన్‌చార్జి ఎంబటి నవీన్, శివ పాల్గొన్నారు.

సింగరేణి అభివృద్ధికి కృషి చేయాలి : ఎమ్మెల్యే

నియామక పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే జీఎస్ఆర్

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 21 : విధులకు గైర్హాజరు కాకుండా సింగరేణి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం సాయంత్రం జీఎం కార్యాలయంలో 14 మంది డిపెండెంట్లకు జీఎం అబీబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కారుణ్య నియామక పత్రా లు అందజేశారు. అలాగే వివిధ కారణాలతో మరో నలుగురు డిస్మిస్ కాగా, వారిని కూడా తిరిగి విధుల్లోకి తీసుకోడానికి నియామక ఉత్తర్వుల పత్రాలను అందించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ విధులకు గైర్హాజరు కాకుండా సింగరేణి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం వెంకటరామిరెడ్డి, పర్సనల్ మేనేజర్ మారుతి పాల్గొన్నారు.

యాంటీ డ్రగ్‌పై అవగాహన

సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి

మహదేవపూర్/ టేకుమట్ల/ కాటారం/ కాళేశ్వరం/ భూపాలపల్లి రూరల్/ చిట్యాల/ మహాముత్తారం, ఆగస్టు 21 : యాంటీ డ్రగ్‌పై బుధవారం జిల్లాలోని పలు మండలాల్లో పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. మాదకద్రవ్యాలపై వ్యాస రచన పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మహదేవపూర్, టేకుమట్ల, కాళేశ్వరం, భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పాఠశాల, కాటారం మండలకేంద్రంలో ని గిరిజన గురుకుల బాలుర కళాశాల, చిట్యా ల సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల, ఇంటర్ కళాశాల, మహాముత్తారం కస్తూర్బా బాలికల కళాశాలలో మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, సీఐ నాగార్జునరావు, టేకుమట్ల, కాటారం, కా ళేశ్వరం, చిట్యాల ఎస్సైలు అమరేందర్‌రెడ్డి, అ భినవ్, చక్రపాణి, ఎండీ షాఖాన్ మాట్లాడు తూ విదార్థులు మత్తుకు బానిసై జీవితాలను నాశనం చేకోవద్దని, మంచిగా చదువుకొని ఉ న్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. మహదేవపూర్‌లో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రథమ బహుమతి బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి సీహెచ్ అభిరామ్, ద్వితీయ బహుమతి బాలికల పాఠశాల విద్యార్థిని సాయి ప్రదీపిక, తృతీయ బాలుర పాఠశాల ఏ రాజశేఖర్‌కు అందజేశారు. బాలుర,బాలికల ఉన్నత పాఠశాలలకు గ్రంథాలయం బుక్స్, పోటీ పరీక్షల మ్యాగజైన్స్ కోసం ఒక్కో పాఠశాలకు రూ.5వేల విరాళం అందజేస్తానని డీఎస్పీ హామీ ఇచ్చారు. సీఐ రామచంద్రరావు, మహదేవపూర్, మహాముత్తారం ఎస్సైలు పవన్‌కుమార్, మహేందర్‌కుమార్, కాటారం గిరిజన బాలుర కళాశాల ప్రిన్సిపాళ్లు రాజేందర్, భిక్షపతి, హెచ్ఎంలు బండం రాజిరెడ్డి, సరిత పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం

కన్నాయిగూడెం, ఆగస్టు 21 : కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉం టుందని, ఎవరూ అధైర్య పద్దని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య అన్నారు. మండలంలోని గూర్రేవుల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త లేగల సారయ్య కూతురు వివాహం చేయలేక నిస్సాహాయస్థితిలో ఉన్న విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు స్పందించారు. జిల్లా పార్టీ తరపున రూ.30వేలు, మండల పార్టీ తరపున రూ.10వేలను మొత్తం రూ.40వేలు బుధవారం మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య పార్టీ శ్రేణులతో కలిసి సారయ్య కుటుంబానికి అందించారు. అనంతరం ఇదే గ్రామానికి చెందిన మరో కార్యకర్త శ్రీరాముల వెంకన్న కుమారుడికి చేయి విరుగగా అతన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. మం డల పార్టీ మాజీ అధ్యక్షుడు ప్రభాకర్, గ్రామపార్టీ అధ్యక్షుడు నామని తిరుపతి, నరేందర్, నాయకులు కిశోర్, వెంకటేశ్, శ్రీనివాస్, నారాయణ, జగన్, నరేశ్, మహేశ్, నిరంజన్, రామారావు, లక్ష్మణ్, అశోక్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, వెంకన్న, సందీప్, సుమన్, మధుకర్ పాల్గొన్నారు.

వైద్యురాలిపై దురుసుగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు

మంగపేట, ఆగస్టు 21 : మంగపేట పీహెచ్‌సీ వైద్యురాలు వైశాలిపై దురుసుగా ప్రవర్తించిన ముకుందం అనే వ్యక్తిపై న్యూసెన్స్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై టీవీఆర్ సూరి తెలిపారు. ఆసుపత్రిలో ఓపీ విభాగం వద్ద బుధవారం విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో ముకుందం తనపై దురుసుగా ప్రవర్తించి, దాడి చేసినట్లు వైద్యురాలు ఫోన్‌లో తెలిపిందన్నారు. హెడ్ కానిస్టేబుల్ సూరయ్య, కానిస్టేబుల్ ప్రసాద్‌ను దవాఖాన వద్దకు పంపించి విచారించామన్నారు. అనంతరం సదరు వ్యక్తిపై న్యూసెన్స్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ జీవో పాస్ చేయొద్దు

మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభాకర్

వెంకటాపురం(నూగూరు) : నిరసన తెలుపుతున్న మాలమహానాడు నాయకులు

కృష్ణకాలనీ, ఆగస్టు 21 : మాలలకు న్యాయం జరిగేంత వరకు ఎస్సీ వర్గీకరణ జీవోను పాస్ చేయొద్దని మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభాకర్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు జాతీయ కమిటీ ఆదేశాల మేరకు దేశవ్యాప్త బంద్‌లో భాగంగా జిల్లా కేంద్రంలోని టీజీఎస్ ఆర్టీసీ భూపాలపల్లి బస్సు డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ పాఠశాలలు, వ్యాపార వాణిజ్య సంస్థలు, చిరు వ్యాపారాలు, ఆటోలు బంద్ చేయిస్తున్న క్రమంలో పోలీసులు తమను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారన్నారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకించడంలో మాలలు ఐక్యం కావాలన్నారు. ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకుంటే దేశవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మాల మహానాడు రాష్ట్ర జనరల్ సెక్రటరీ గుండాల సునీల్‌చంద్ర, జిల్లా మాజీ అధ్యక్షుడు పసుల అశోక్, జిల్లా నాయకులు ముద్దమల్ల సమ్మయ్య, జిల్లా యూత్ ప్రెసిడెంట్ బామాండ్లపెల్లి అశోక్, పసుల రాకేశ్ పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో నిరసన

వెంకటాపురం(నూగూరు)/మంగపేట : : మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలమహానాడు ఆధ్వర్యంలో బుధవారం నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. మండల అధ్యక్షుడు సాదనపల్లి చిట్టిబాబు, నాయకులు సుందర్ రావు, ఆదినారాయణ, మోహన్, మోతుకూరి రాజు, రవి, రమేశ్, రమణయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు. మంగపేట మండలంలోని రాజుపేట మెయిన్ రోడ్డుపై మాల మహానాడు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు.

జీతాలు ఇవ్వాలని జీపీ కార్మికుల నిరసన

కాటారం, ఆగస్టు 21 : ప్రభుత్వం తమకు వెంటనే జీతాలివ్వాలని డిమాండ్ చేస్తూ జీపీ కార్మికులు బుధవారం విధులు బహిష్కరించారు. మండలంలోని చిద్నెపల్లి, ప్రతాపగిరి గ్రామ పంచాయతీల్లోని కార్మికులు పది నెలల నుంచి జీతాలు రావడం లేదని గోడు వెల్లబోసుకున్నారు. జీతాలు ఇచ్చేదాకా పనుల్లోకి రామంటూ తేల్చి చెప్పారు. అనంతరం కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

చిట్యాల, ఆగస్టు 21 : మండలకేంద్రానికి చెందిన మూసాపూరి సరోజన అనారోగ్యంతో దవాఖానలో వైద్యం చేయించుకొని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి రూ.45 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు చేయగా ఆయన ఆదేశాల మేరకు బుధవారం బీఆర్ఎస్ నాయకులు సరోజన ఇంటికి వెళ్లి చెక్కు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకుడు చింతల రమేశ్‌ముదిరాజ్, జన్నె యుగేందర్, పువ్వాటి హరికృష్ణ, గురుకుంట్ల కిరణ్, కోడెల రాజమల్లు, వీనవంక శ్రీదేవి, ఉప్పుల కిరణ్, రాయని శ్రీకాంత్, దొడ్డె శంకర్, మూసాపురి రవి పాల్గొన్నారు.

మంత్రికి జెన్‌కో నిర్వాసితుల వినతి

మల్హర్, ఆగస్టు 21 : మండలంలోని తాడిచెర్ల జెన్‌కో ఓసీపీ భూ నిర్వాసితులు మంత్రి శ్రీధర్‌బాబును బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. డేంజర్ జోన్‌లోని నివాస గృహాలను సేకరించడానికి త్వరగా చర్యలు తీసుకోవాలని కోరగా స్పందించిన మంత్రి జెన్‌కో అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో నిర్వాసితులు దండు రమేశ్, కేసారపు చంద్రయ్య, దన్నపునేని అశోక్‌రావు, సురేశ్‌రావు, బొబ్బిలి రాజు, ఉదయ్ పాల్గొన్నారు.

'వృద్ధులను గౌరవించడం మన సంస్కృతి'

కృష్ణకాలనీ, ఆగస్టు 21: వృద్ధులను గౌరవించడం మన సంప్రదాయమని జిల్లా సీనియ ర్ సివిల్ జడ్జి, జి ల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే జయరాంరెడ్డి తెలిపారు. ప్రపంచ సీనియర్ సిటిజన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని అమృతవర్షిణి అక్షర స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న అనాథ వృద్ధాశ్రమంలో న్యాయ అవగాహన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జయరాంరెడ్డి వృద్ధాశ్రమంలో ఉంటున్న వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద మనుషులను ఇబ్బందులకు గురిచేయొద్దని సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జీ ప్రియాంక, స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు శ్యామ్, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

స్నేహ పూర్వక వాతావరణం కల్పించాలి

గోవిందరావుపేట, ఆగస్టు 21 : బాలబాలికలకు స్నేహ పూర్వక వాతావరణాన్ని కల్పించాలని ఎంపీడీవో జవహర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేయగా ఎంపీడీవో హాజరై మాట్లాడారు. బాలల హక్కులను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సమావేశంలో హెచ్ఎం సోమిరెడ్డి, సీడీపీవో మల్లీశ్వరీ, వైద్యాధికారి చంద్రకాంత్ పాల్గొన్నారు.

యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేయాలి

భద్రతపై మాట్లాడుతున్న డీఎస్పీ

గణపురం, ఆగస్టు 21 : జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థులతో యాంటి ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి, విద్యార్థులకు అవగాహన కల్పించాలని డీఎస్పీ సంపత్‌రావు అన్నారు. బుధవారం ఆయన గణపురం ఎస్సై రేఖాఅశోక్‌తో కలిసి మెడికల్ కళాశాలను పరిశీలించారు. విద్యార్థులకు చేపట్టాల్సిన భద్రతపై ప్రిన్సిపాల్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కళాశాల ఆవరణ, పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌లు జరుగకుండా ప్రత్యేక చొరవ తీసుకావాలన్నారు. విద్యార్థుల భద్రతపై ఎలాంటి సమస్య ఉన్నా నే రుగా 100కు డయల్ చేయాలని, అలాగే స్థానిక పోలీస్ స్టేషన్, ఎ స్సై మొబైల్ నంబర్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

వైద్య విద్యార్థుల ర్యాలీ

గణపురం : వైద్యురాలిపై లైంగిక దాడి, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని భూపాలపల్లి మెడికల్ కళాశాల వైద్య విద్యార్థులు డిమాండ్ చేశారు. జూడా హత్యను నిరసిస్తూ బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఘటనను రాజకీయం చేయకుండా, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

మంత్రుల అండదండలతో దందాలు

ములుగురూరల్, ఆగస్టు 21 : తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుం చి ములుగు జిల్లా వ్యాప్తంగా రైస్ మి ల్లర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పీడీఎస్ బియ్యం దందా ఇష్టానుసారంగా కొనసాగుతోందని బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ ఆరోపించారు. బుధవారం ములుగులోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సురేందర్ పాల్గొని మాట్లాడారు. స్థానిక మంత్రితో పాటు ఇతర మంత్రుల అండదండలతో వారి అనుచరుల ఆధ్వర్యంలో పీడీఎస్ దందా యథేచ్ఛగా కొనసాగుతోందన్నారు. క్వారీల నిర్వహణపై కూడా అధికారులు ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. సమావేశంలో జిల్లా కోశాధికారి గంగిశెట్టి రాజ్‌కుమార్, నాయకులు రాయించు నాగరాజు, హేమాద్రి, అజ్మీ రా కిశోర్‌నాయక్, బానోత్ దేవ్‌సింగ్, జిల్లా నాయకులు కళ్లెపు ప్రవీణ్, ఈ మహేశ్, జీ సిద్ధార్థ పాల్గొన్నారు.

అయోమయంలో రుణమాఫీ కాని రైతులు

వ్యవసాయశాఖ గ్రీవెన్స్‌లో 250కు పైగా దరఖాస్తులు

ఏటూరునాగారం, ఆగస్టు 21 : రుణమాఫీపై రైతులు అయోమయానికి గురవుతున్నారు. రుణమాఫీ కాని రైతులు వ్యవసాయశాఖ గ్రీవెన్స్, బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహిస్తున్న వ్యవసాయశాఖ గ్రీవెన్స్‌లో ఇప్పటి వరకు 250 వరకు రుణమాఫీకి సంబంధించిన దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఇందులో రేషన్‌కార్డు లేని వారు 143మంది వరకు దరఖాస్తులు అందచేసినట్లు తెలుస్తోంది.

సెల్ నెట్‌వర్క్ సేవలను ప్రారంభించిన ఎస్పీ

తాడ్వాయి, ఆగస్టు 21 : మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన బందాలలో బుధవారం ఎస్పీ శబరీశ్ ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ టవర్‌ను ప్రారంభించారు. బందాల పరిసర గ్రామాలు లింగాల, పోచాపురం, కొడిశాల, అల్లిడూడెం తదితర గ్రామాలకు ఇప్పటి వరకు ఎలాంటి సెల్ నెట్ వర్క్‌లు లేకపోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించిన ఎస్పీ ఎయిర్‌టెల్ సంస్థ ప్రతినిధులతో మాట్లాడి వారిని ఒప్పించి టవర్ నిర్మాణం చేయించారు. పనులు పూర్తి కావడంతో ఎస్పీ సంస్థ ప్రతినిధులతో కలిసి సేవలను ప్రారంభించారు. తమకు సెల్ సేవలు అందించినందుకు ఎస్పీ, సంస్థ ప్రతినిధులకు గిరిజనులు ధన్యవాదాలు తెలిపారు.

ఆర్ఎంపీ కుటుంబానికి ఆర్థిక సాయం

చిట్యాల, ఆగస్టు 21 : జడల్‌పేట శివారు భీష్మనగర్‌కు చెందిన ఆర్ఎంపీ బండారి ప్రభాకర్ ఇటీవల మృతి చెందాడు. బుధవారం దశదిన కర్మ ఉండడంతో ఆర్ఎంపీ, పీఎంపీల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాసర్ల దేవేందర్, బూరరాజు మృతుడి కుటుంబానికి రూ.25వేల ఆర్థిక సాయం అందజేశారు.

మరిన్ని జిల్లా వార్తలు 9వ పేజీలో